




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 142 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 3 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 142 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM FRI 3 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఇక అమరావతికి తిరుగులేదు..
# రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

- రాజ్యసభలోనూ ఆమోదం పొందిన అమరావతి బిల్లు
- అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించిన పార్లమెంట్
- ఇది చారిత్రక ఘట్టమని అభివర్ణించిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:రాజ్యసభలో గురువారం అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టమని సీఎం చంద్రబాబు నాయు డు అభివర్ణించారు. అమరావతికి తిరుగులేదని, అది ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ద్వారా ప్రజల సమష్టి ఆకాంక్షలకు జాతీయ స్థాయిలో బలమైన గొంతుక లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అసమానమైన త్యాగం, చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ కలను సజీవంగా నిలిపాయి. ఈ చారిత్రక విజయం వారికే అంకితం," అని ఆయన అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న స్థిరత్వం లభించిందని, ప్రతి పౌరుడికి సాధికారత, ఆత్మవిశ్వాసం, ప్రగతితో కూడిన కొత్త శకానికి నాంది పలికిందని తెలిపారు. "అమరావతి రాజధాని హోదా ఇప్పుడు ఎలాంటి సందేహాలకు, చర్చలకు, మార్పులకు తావులేకుండా పటిష్టంగా స్థిరపడింది" అని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ఆకాంక్షలకు అండగా నిలిచిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2015 అక్టోబర్ 22న అమరావతికి శంకుస్థాపన చేసిన నాటి నుంచి, 2025 మే 2న దాని పురోగతికి పునరుజ్జీవం పోసే వరకు ప్రతి కీలక దశలోనూ ప్రధాని మోదీ అమరావతికి అండగా నిలిచారని కొనియాడారు. ఈ బిల్లు ముందుకు సాగడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. విభేదాలను పక్కనపెట్టి అమరావతిని ఏకైక 'ప్రజా రాజధాని'గా పునరుద్ఘాటించిన అన్ని పార్టీలు, పార్లమెంట్ సభ్యులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రాజ్యసభలో ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించినట్లు సభాధ్యక్షులు సి.పి. రాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్డీయే సభ్యులు హర్షధ్వానాలు చేశారు. దీంతో అమరావతి ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా చట్టబద్ధమైన గుర్తింపు పొందింది.



## అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది

- ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయన్న ట్రంప్
- ట్రంప్ చెప్పినట్లు తమ సైనిక సామర్థ్యాలను దెబ్బతినలేదన్న ఇరాన్
- మా ఆయుధ సంపత్తి గురించి అమెరికాకు సమాచారం లేదన్న ఇరాన్

పెన్ పవర్ డెస్క్:అమెరికా తమకు లొంగిపోయేవరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయని, వారి నాయకత్వాన్ని తీవ్రస్థాయిలో

మిగతా 2లో



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం..
## వాకౌట్ చేసిన వైసీపీ

- అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ చట్టసవరణ బిల్లు
- రాజ్యసభలో చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం
- ఇప్పటికే లోక్ సభలో బిల్లుకు ఆమోదం

పెన్ పవర్ డెస్క్:అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో చర్చ అనంతరం ఆమోదం తెలిపింది.కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైసీపీ ఎంపీలు వాకౌట్ చేశారు.రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. కాగా, రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టంగా మారనుంది. సభలో 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. పది పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.



## భారత నౌకలకు డోకా లేదు..

### హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

- హర్మ్యూజ్ జలసంధిలో భారత నౌకల భద్రతపై ఆందోళన వద్దన్న ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో జలసంధిపై ఆంక్షలు
- ఇప్పటివరకు 8 భారత నౌకలను సురక్షితంగా బయటకు పంపిన ఇరాన్
- భారత్‌కు రావాల్సిన మరో 19 నౌకలు ఇంకా జలసంధిలోనే చిక్కుకుపోయిన వైనం
- భారత్, చైనా, రష్యా వంటి మిత్ర దేశాలకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రకటన

మిగతా 2లో


## రాజధానికి పట్టిన గ్రహణం వీడింది..

### ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకుందాం: మంత్రి నారా లోకేశ్

- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లుకు ఆమోదం
- ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకోవాలని లోకేశ్ పిలుపు
- #APThanksIndia హ్యాష్‌ట్యాగ్‌తో పోస్టులు పెట్టాలని సూచన
- రాజ్యసభలో బిల్లు పాసయ్యాక ఎంపీలతో మంత్రి లోకేశ్ భేటీ
- రాష్ట్రపతి ఆమోదం తర్వాత గెజిట్ విడుదల చేయనున్న కేంద్రం

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన హామీ లభించింది. ఈ మేరకు ప్రవేశపెట్టిన ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమో దముద్ర వేశాయి.

మిగతా 2లో




## నాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు

### తెలంగాణ బీజేపీ ఎంపీ

- విభజన తర్వాత అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకున్నారన్న లక్ష్మణ్
- రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందన్న లక్ష్మణ్
- జగన్ హయాంలో మూడు ముక్కలాడి రైతులు, మహిళలను ఇబ్బంది పెట్టారని మండిపాటు

మిగతా 2లో





## హర్మ్యూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం..
## 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు

- హర్మ్యూజ్ జలసంధి సంక్షోభంపై యూకే ఆధ్వర్యంలో 35 దేశాల సమావేశం
- ఈ కీలక భేటీకి భారత్‌ను ఆహ్వానించిన యునైటెడ్ కింగ్‌డమ్
- వర్చువల్ సమావేశానికి హాజరుకానున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ
- ఇప్పటికే 6 భారత నౌకలు సురక్షితంగా జలసంధిని దాటాయని తెలిపిన విదేశాంగ శాఖ
- మిత్రదేశాలు సొంతంగా పోరాడాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు


మిగతా 2లో

## ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

- ఏ మాత్రం నిధుల లభ్యత ఉన్నా పెండింగ్ బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశం
- బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి సూచన
- పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

పెన్ పవర్ డెస్క్:గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యో గుల పెండింగ్

మిగతా 2లో




## హైదరాబాద్ సహా పలు నగరాల్లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు



- ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఈడీ సోదాలు
- బెంగాల్ బొగ్గు స్మగ్లింగ్ కేసుకు సంబంధించి ఈడీ సోదాలు
- గతంలో బెంగాల్‌లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు

మిగతా 2లో



## చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుంది

పెన్ పవర్ డెస్క్:తెలుగు ప్రజలందరికీ చరిత్రాత్మకమైన రోజు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుందని చెప్పారు. రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానం దరాయ్ ప్రవేశపెట్టారు. అనంతరం చర్చకు ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అనుమతించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. "అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఏపీ రాజధాని గురించి

మిగతా 2లో

## ప్రగతిశీల బడ్జెట్‌తో రాష్ట్రాభివృద్ధికి బాటలు : ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ప్రగతిశీలదని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిగురువారం ప్రశంసలు వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి , సంక్షేమాన్ని రూపుదిద్దుకున్న ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందన్నారు.వివిధ రంగాలకు సముచిత కేటాయింపులు చేయడం, ముఖ్యంగా నీటిపారుదల, వ్యవసాయం, పేదల సంక్షేమం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి బడ్జెట్ దోహదపడే విధంగా ఉందని తెలిపారు. అవరోధాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే కార్యాచరణతో ఈ బడ్జెట్ రూపొందించబడిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఉండి, అభివృద్ధి మరియు సంక్షేమానికి సమతుల్యత కల్పించే దిశగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఇసుక తోడేళ్లు.. పాతాళంలోకి జలాలు

## యంత్రాంగం మౌనం.. భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం





సీతానగరం, పెన్ పవర్, ఏప్రియల్ 02: గోదావరి తీరంలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు రేయింబవళ్లు తేడా లేకుండా అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. నిబంధనలకు పాతరేస్తూ... గోదారి తల్లి గుండెల్లో భారీ యంత్రాలు దింపుతున్నారు. సీతానగరం మండలంలోని రఘుదేవపురం ఇసుక ర్యాంపు నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీనితో ఇసుకరాంపుల నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా నదీ గర్భంలో జెసిపి లతో అనుమతులకు మించి లోతు తవ్వుతూ పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు పరిమితికి మించి ఇసుక రవాణా జరుగుతున్న ప్రభుత్వ అధికారులు మైనింగ్ అధికారులు చోద్యం చూడడం వెనక ఆశ్చర్యం ఏమిటో అని ప్రజల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఇసుక తరలింపుతో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, నీటి కాలుష్యం, పర్యావరణ సమతుల్యత వంటి సమస్యలు తలెత్తుతున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. నిబంధనలు పాటించకుండా మనల్ని ఎవడ్రా ఆపేది అన్నట్టుగా ఇసుక వ్యాపారులు ఓవర్ లోడ్ తో నీరు కారుతూ ఓవర్ లోడ్ తో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు. అధికారిక ర్యాంపులో అడ్డగోలు తవ్వకాలు నదీ గర్భానికి తూట్లు ప్రభుత్వ నిబంధనలు జీవోలు కాగితాలకే పరిమితం పరిమితమైపోయి. ఇసుక మాఫియా కొన్నిటికి బిల్లులు లేకుండా విళయ తాండవం చేస్తోంది. ప్రభుత్వ అధికారులు మైన్స్ అధికారులు విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా లో సంక్షేమ పథకాలకు రూ.2,163. కోట్లు కేటాయింపులు

### బడ్జెట్ ఔట్‌రీచ్ పై అధికారుల సమీక్ష లో మంత్రి డా. నిమ్మల రామా నాయుడు





రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఏప్రిల్ 2
తూర్పు గోదావరి జిల్లాకు 2026-27 ఆర్థిక సంవత్సరం లో బడ్జెట్ కేటాయింపులలో రూ. 3,832.08 కోట్లలో సంక్షేమ పథకాలకు రూ. 2,163.30 కోట్లు కేటాయింపులు జరిగినట్లు తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామా నాయుడు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బడ్జెట్ ఔట్‌రీచ్ 2026-27 సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, 2024 లో ఖాళీ కుండ ఇచ్చిన పరిస్థితి ఉందనీ దాన్ని నింపే బాధ్యతను చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పులు తీర్చాల్సి ఉండగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి "వెంటిలేటర్‌పై ఉందని క్రమంగా సాధారణ స్థితికి తీసుకువస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారం రాష్ట్ర అభివృద్ధికి దోహద పడిందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి దేశానికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.పారిశ్రామిక రంగ అభివృద్ధికి వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. 20 లక్షల ఉద్యోగ అవకాశాల దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రామా నాయుడు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో సంక్షేమ పథకాల అమలుకు రూ. 2,163.30 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ. 1,423.48 కోట్లు, తల్లికి వందనం కు రూ. 387.61 కోట్లు, అన్నదాత సుఖీభవ కు రూ. 162.67 కోట్లు, దీపం పథకం కు రూ. 123.41 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం కింద రూ. 46.43 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో పథకానికి రూ. 19.70 కోట్లు కేటాయించామని తెలిపారు. జిల్లాకు మొత్తం రూ. 3,832.08 కోట్లు కేటాయించగా, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకు రూ. 416 కోట్లు, ఆరోగ్య శాఖకు రూ. 319 కోట్లు, విద్యాశాఖకు రూ. 162 కోట్లు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి రూ. 152 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. స్థానిక సంస్థలు, ప్రభుత్వ శాఖలు ఆదాయ వనరులు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడిపూడి సత్తిబాబు, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, ఆర్డీవోలు ఆర్. శివరాముడు, కె. ఆనందరావు, సీపీవో ఎల్. అప్పలకొండ, అధికా రులు, కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానికి పార్లమెంట్ ఆమోదం పోలవరం జిల్లాలో ఘనంగా వేడుకలు






**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:**
ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంట్ ఉభయ సభలలో ఆమోదం లభించడం ఎంతో గొప్ప విషయమని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పోలవరం జిల్లా వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, మహిళా సంఘాల గృహాలలో అమరావతి రాజధాని ఆమోదంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. "అమరావతి అంటే కేవలం రాజధాని కాదు, మన ఆత్మగౌరవం, మన గర్వం" అనే సందేశాన్ని విద్యార్థుల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చేర్చేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కేకులు కట్ చేసి ఆనందం వ్యక్తం చేయగా, వివిధ గ్రామాలలో ప్రజలు సంతోషోత్సాహాలతో కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో రంగవల్లులు వేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.అమరావతి రాజధాని ఏర్పాటును పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయ భవనాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన అమరావతి సెలబ్రేషన్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, డిప్యూటీ తాసిల్దార్ పృద్వి, ఐటీడీఏ మేనేజర్ బి. రాజు, సీనియర్ అసిస్టెంట్ పల్లాల భీమిరెడ్డి, ఆర్ఓఎఫ్ఆర్ సెల్ అధికారి జి. ఆనంద్, గిరిజన సంక్షేమ శాఖ హెచ్ది గోపాల్, ఐటీడీఏ సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అటవీ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:**
పోలవరం జిల్లా గంగవరం మండలంలోని అటవీ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. గ్రామాలతో పాటు అటవీ ప్రాంతాల్లో ఎటువంటి అక్రమ చర్యలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహామూర్తి, గంగవరం ఎస్సై వెంకయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు గంగవరం మండలంలోని లక్కొండ, గురగొమ్మి అటవీ ప్రాంతాల్లో ఈ డ్రోన్ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. గురువారం సాయంత్రం అడ్డతీగల సీఐ నరసింహామూర్తి, గంగవరం ఎస్సై



వెంకయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఈ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. అటవీ ప్రాంతాల్లో రహస్యంగా జరుగుతున్న కోడిపందాలు, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించి కట్టడి చేయడమే ఈ నిఘా ప్రధాన లక్ష్యమని పోలీసులు పేర్కొన్నారు. డ్రోన్ సాయంతో విస్తారమైన అటవీ ప్రాంతాలను



సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని, దీంతో నేర కార్యకలాపాలపై కట్టడి సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికిన చైర్మన్ గల్లా రాము





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02:-** గత నెలలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు నేటితో ముగిశాయి ఈ సందర్భంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము ( రామచంద్రరావు ) విద్యార్థులకు వీడ్కోలు పలికారు. గతంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పరీక్షను వాయిదా వేశారు ఆ పదో తరగతి పరీక్ష నేడు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ వద్దకు వెళ్లి గోకవరం మండలంలోని వివిధ హైస్కూల్ నుండి జంబ్లింగ్ విధానంలో పలు పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులతో భూపతిపాలెం స్కూల్ వద్ద తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చైర్మన్ విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్తులో మంచి చదువులు చదువుకునే ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు చదువులు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకు రావాలని చదువు విషయంలో ఎలాంటి అవసరాలు ఉన్నా ఒక సోదరుల మీకెప్పుడూ నా వంతు సహకారం అందిస్తానని ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు.

## యార్లగడ్డ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు



**వై రామవరం,పెన్ పవర్,ఏప్రిల్ 2:** యార్లగడ్డ పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని ఏజెన్సీ డీఈఓ వై మల్లేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

గత నెల 16వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారంతో ముగిశాయని, ప్రశాంత వాతావరణంలో ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ లేకుండా జరిగాయి అన్నారు. గతంలో పోస్ట్ పోన్ అయిన ఇంగ్లీష్ పరీక్ష గురువారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆశ్రమ బాలికల పాఠశాల జడ్డంగి, సింగంపల్లి, హోసన్న పబ్లిక్ స్కూల్ వేటమామిడి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

## భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఏప్రిల్ 2**
నగరంలో జరిగే భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. గాదాలమ్మ నగర్, తారకరామ నగర్లో పలు భవనాల ప్లాన్ లను పరిశీలించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతలను తనిఖీ చేశారు. రాజమహేంద్రవరంలో నిర్మిస్తున్న భవనాలు వాటి అనుమతి పొందిన ప్లాన్లకు అనుగుణంగా నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతే ఆయా భవనాల్లోకి అడుగుపెట్టాలని యజమానులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. నూతనంగా నిర్మాణం చేసే భవనాలు తగిన డ్రైనేజి సిస్టం, గ్రీనరీ ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీ కొండలరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## చిరస్మరణీయుడు పోతుల వీరభద్రరావు : మంత్రి దుర్గేష్ నివాళి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 2:**
విలువలతో కూడిన రాజకీయాలు చేసి, సాహిత్య, క్రీడా , సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసి, అజాతశత్రువు గా పేరొందిన మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పోతుల వీరభద్రరావు చిరస్మరణీయుడని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తదితరులు పేర్కొన్నారు. వీరభద్రరావు 27వ వర్ధంత్యుత్సవం స్థానిక శ్రీ వీరేశలింగం పురమందిరం (టౌన్ హాలు) లో జరిగింది. మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ వీరభద్రరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోతుల వీరభద్రరావు ట్రస్ట్ కార్యదర్శి, కోశాధికారి ఆకుల వీర్రాజు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు డా బివిఎస్ మూర్తి అధ్యక్షత వహించగా సభను యాక్షన్ సంస్థ కో ఆర్డినేటర్ మేడా గురుదత్త ప్రసాద్ ప్రారంభించారు. టౌన్ హాలు ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు, మద్దూరి శివ సుబ్బారావు,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ రావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, వైసిపి నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, జగన్నాథం వెంకటరెడ్డి, రెడ్డి రాజు, బాక్స్ ప్రసాద్, తోట సుబ్బారావు, అయ్యల గోపి, పివిఎస్ కృష్ణారావు, సుంకర నాగేంద్ర కిషోర్, డి నీలకంఠరావు, బెజవాడ రంగారావు, తదితరులు పోతుల వీరభద్రరావు సేవలను కొనియాడారు. ఈసందర్భంగా పాత్రికేయుడు, రచయిత భమిడిపల్లి వీర రాఘవరావు, సేవారంగంలో పిచ్చుక వెంకట రాంబాబు, క్రీడారంగంలో శీర గంగాధరరావులను పురస్కారాలతో మంత్రి దుర్గేష్ తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాకా కార్యదర్శి జివి రమణ, బెజవాడ రాజ్ కుమార్, మంచాల బాబ్జి, వివి సుబ్రహ్మణ్యం, విటివి సుబ్బారావు, రుక్మగద రావు, డిహెచ్ పి శాస్త్రి, ముంగండి సూర్యనారాయణ, పలువురు ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్షతో అంబేద్కర్ ఆశయాలకు సంకల్పం

### బొమ్మూరు అంబేద్కర్ యూత్ అధ్యక్షులు రాము



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:**
సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా భీమ్ దీక్ష కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వడ్లమూరి రాము అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి భీమ్ దీక్ష చేపట్టారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను కాపాడుతూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దారి చూపుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి, హక్కుల కోసం చట్టబద్ధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దండాబత్తిన విజయ కుమార్, జనరల్ సెక్రెటరీ రాబర్ట్ విష్ణు, బందిల మని, కోడూరి సురేష్, సకల సతీష్, సకల మారి, కుద్రపు రవి కుమార్, స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదబాధితులకు గ్లోబల్ అలుమ్ని వెల్ఫేర్ ట్రస్టు స్కూల్ మెట్ ట్రస్ట్ యువత చేయుత



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02** :--ఇటీవల గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామంలోని గంగా భవాని నగర్ శివారులో కుంజాల రఘుపతి,కుటేటి దుర్గాలకు చెందిన రెండు తాటకిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై కాలిపోయాయి విషయం తెలిసిన స్కూలు మెట్ ట్రస్టు గ్రూప్ లో మెసేజ్ చేసిన స్పందించిన యువత 19,500/- విలువ గల వంట సామాన్లు, బట్టలు, మాత్రమే కాకుండా కొంత డబ్బులు బాధితుల వద్దకు వెళ్లి అందజేసి పరామర్శించి,ధైర్యం చెప్పారు. ట్రస్ట్ నుంచి మెసేజ్ పెట్టిన వెంటనే రెస్పాన్స్ అయిన యువత గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే ఎక్కడ ఉన్నా వెంటనే స్పందిస్తారు వారు ఆర్థిక సహాయం చేస్తారు ఈ కార్యక్రమంలో , ట్రస్టు ప్రెసిడెంట్ కాకర విష్ణు,ట్రస్టు గౌరవ సభ్యులు సత్యం పెద్దబ్బులు, పాటి అప్పలరాజు తాతీలు,నారా ప్రసాద్, పప్పు రాఘవులు,పెదిరెడ్ల రాజు మాస్టర్,డాక్టర్ గుల్లిశీకల నాని,సురపరెడ్డి రామక్రిష్ణ, తిరుపతి బాబి, దర్శిపూడి వెంకన్న,కాళ్ళ దుర్గా ప్రసాద్,పంతం వీరబాబు, చెక్క గణేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ం

## సర్పంచ్ అంటే గ్రామంలో పెత్తనం కాదు గ్రామానికి సేవకుడుగా పని చేసే బాధ్యత.

కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు అదిలక్ష్మీ జోగేశ్వరరావు





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02:-**ఒక ప్రజా ప్రతినిధి గా ప్రజాసేవ చేయడంలో చాలా సంతృప్తి ఉంటుందని కృష్ణుని పాలెం గ్రామ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు అన్నారు. సర్పంచ్ గా తన చివరి రోజు నాడు కృష్ణుని పాలెం పంచాయితీ కార్యాలయంలో చివరిసారిగా తన కుర్చీలో ఆసీనులై తన మనసులో మాటను వ్యక్త పరిచారు.ఈ ఐదు సంవత్సరాలలో రాజకీయం పార్టీల పరంగా ఎన్నోసమస్యలు ఎదురైనా ఒక ప్రజా ప్రతినిధి గా ప్రజలకు సేవ చేయడంలో మాత్రం ఎప్పుడూ ఇబ్బంది కలగలేదని మా గ్రామ ప్రజలే కాకుండా అన్ని రాజకీయ పార్టీ నాయకులు అధికారులు మంచి సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించారని ఆమె అన్నారు. పంచాయతీ కార్యదర్శి రమణ కుమారి సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వర రావుకి సాధారణంగా వీడ్కోలు పలికారు. అనంతరం సర్పంచ్ దంపతులు పంచాయతీ సిబ్బంది కి స్వీట్లు పంచి ఇంత కాలం తనకు సహకరించిన మీ అందరూ మంచి ఉన్నతాధికారులుగా ఉండాలని ఆశీర్వదించారు. ఒక సర్పంచ్ గా చివరన ఈ మాటలు గ్రామ ప్రజలందరూ అభివృద్ధి చెంది సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుతున్నాను అంటూ తన చివరి ప్రసంగాన్ని ముగించారు.

## పంచాయితీ పాలకవర్గానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు పౌర సన్మానం.





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02:-** ఏప్రిల్ రెండో తేదీ నుంచి సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో స్థానిక పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యులను రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు గురువారం గోకవరం పంచాయతీ కార్యాలయం వద్ద వారిని ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి,పూలమాలతో ఘనం గా సత్కరించి, మహిళలకు పట్టుచీరలు, పురుషులకు బట్టలు అందించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాలు మణిరత్నం,పెద్దాడ వెంకన్న దొర, తాటికొండ సురేష్,తుమ్మల బుజ్జి,పదిలం చక్రారావు,మండే గౌతమ్, కాకర దుర్గారావు, నందూరి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# రోజూ నడకను అలవాటు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

### పి ఎమ్ పి మండల శాఖ అధ్యక్షులు పి చిన్ని.







**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02:--** ప్రతిరోజు నడవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ గోకవరం మండలశాఖ అధ్యక్షులు మరియు జిల్లాకోశాధికారి పి చిన్ని అన్నారు. నేషనల్ వాకింగ్ డే సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) గోకవరం మండలం ఆధ్వర్యంలో బుధవారం గోకవరం లో మోర్నింగ్ వాక్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ ప్రోగ్రామ్ లో రహదారి పై వెళ్ళే పాదచారులకు నడకపై అవగాహన కల్పిస్తూ ప్రతి రోజూ నడకను అలవాటు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,మధుమేహం, క్యాన్సర్ వంటి జబ్బులను నివారించవచ్చని,దీని ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి మెదడు చురుగ్గా పనిచేస్తుందని కనుక ప్రతి ఒక్కరూ రోజూ 30-60 నిమిషాలు నడక సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా కోశాధికారి పి చిన్ని,మండల కార్యదర్శి ఎస్. సూరిబాబు,కోశాధికారి జి.లాజర్, వైస్ ప్రెసిడెంట్స్ ఎమ్. నాగేశ్వరావు, జి నాని, సహాయ కార్యదర్శిలు జి. వెంకటేష్,జె మూర్తి,ఐ నాగేశ్వరావు, గోకవరం మండల అసోసియేషన్ సభ్యులు టి.ఆంజనేయులు,జె శర్మ,కె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హనుమవిజయోత్సవం సందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజలు



**గంగవరం/ రంపచోడవరం ,పెన్ పవర్, ఏప్రిల్ 2:** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లోని దేవీపట్నం రోడ్డులో కొలువైన శ్రీ విరాట్ విజయ ఆంజనేయస్వామి సహిత శ్రీ కోదండరామాలయంలో హనుమవిజయోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విరాట్ విజయ ఆంజనేయస్వామి వారి మూల విరాట్‌కు ఆలయ అర్చకులు యజ్ఞసూర్యశాయి కిరణ్ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోసం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ కార్యవర్గ సంఘ్ ప్రముఖులు సార్ల చిన్నారెడ్డి దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ పల్లాల రామిరెడ్డి, ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.






## రూ.255 కోట్లతో ఉంగుటూరు నియోజకవర్గం బడ్జెట్ అంచనాలు





**పెన్ పవర్, ఉంగుటూరు । ఏప్రిల్ 02:** ఉంగుటూరు నియోజకవర్గానికి 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.255 కోట్లతో బడ్జెట్ అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధర్మరాజు తెలిపారు.
గురువారం సాయంత్రం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో 23 శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఈ బడ్జెట్ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.
అధికారులు సమన్వయంతో పనిచేసి నిధులను సజావుగా వినియోగించాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారు. అలాగే రేపటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు తరచుగా గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.
గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కూటమి నాయకులను కలుపుకొని సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే ధర్మరాజు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వేసవిలో ఏ గ్రామంలోనూ మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాజా నాయక్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. సత్యనారాయణ, వేణుగోపాల్, నాలుగు మండలాల ఎంఆర్వోలు, ఎండీఓలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఏప్రిల్ 2;** గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం జీలుగుమిల్లిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల వసతి గృహాన్ని జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్య ప్రగతికి బాటలు వేయాలని అన్నారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత నిల్వ విధానం అంటే అంశాలను గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సౌకర్యాలు తక్షణమే కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

---



**పెన్ పవర్ ఉంగుటూరు, ఏప్రిల్ 02**
గడచిన ఐదేళ్ల కాలంలో గోపీనాథపట్నం గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన పంచాయతీ పాలకవర్గం ఆదర్శప్రాయమని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు.
గురువారం గోపీనాథపట్నం గ్రామంలో సర్పంచ్ పి. విష్ణుమూర్తి అధ్యక్షతన పంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులపై సభ్యులు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు.
అనంతరం పాలకవర్గ సభ్యులను గ్రామ సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది సత్కరించి అభినందించారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయడం వల్లే ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించగలిగామని పలువురు సభ్యులు పేర్కొన్నారు.

# కోకో, జీడి పంటల నుండి నాణ్యమైన ఉత్పత్తులు రాబట్టి, వాటిని విదేశాలకు ఎగుమతి.

**అవసరమైన పరిశోధన కార్యక్రమాలు చేపట్టి, ఉపాధి అవకాశాలు కల్పించాలి**



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 02** మన భారతీయ కోకో మరియు జీడి పంటల నుండి నాణ్యమైన ఉత్పత్తులు రాబట్టి, వాటిని విదేశాలకు ఎగుమతి చేసి రాబోయే సంవత్సరాల్లో అనగా 2030 నాటికి , ప్రధాన గ్లోబల్ బ్రాండ్స్ గా మార్చబడాలనే లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం తమ వార్షిక బడ్జెట్ 2026–27 లో ప్రకటించిన నేపథ్యంలో, ఈరోజు న్యూఢిల్లీ, కృషి భవన్ లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి అధికారుల ఽ శాస్త్రవేత్తల సమన్వయ సమావేశానికి
డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయరావు హాజరై, ఆంధ్రప్రదేశ్ లోని కోకో మరియు జీడి పంటల సాగు వివరాలు, ఉత్పత్తి సామర్థ్యం, ప్రాసెసింగ్ గురించి వివరిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన పంటలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాయలసీమ ప్రాంతాన్ని "హార్టికల్చర్ హబ్" గా మరియు ఏలూరు జిల్లాను "కోకో హబ్" గా ప్రకటించి, రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2026–27 లో, 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిన సంగతి ఉపకులపతి సమావేశంలో ప్రకటించిన వెంటనే ఉన్నతాధికారులందరూ హర్షధ్వానాలతో అభినందనలు తెలియజేశారు. ప్రత్యేకంగా, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఏ.ఆర్) డైరెక్టర్ జనరల్ డా. మంగిలాల్ జాట్ అభినందనలు తెలియజేస్తూ, డా.వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన పరిశోధన కార్యక్రమాలు చేపట్టి, ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉపకులపతి డా. కె. ధనుంజయరావు ఆహ్వానం మేరకు ఈ సంవత్సరంలో డా . వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో, దేశవ్యాప్తంగా కోకో మరియు జీడి పంట సాగు విస్తీర్ణం పెంచడంతోపాటు, నాణ్యమైన ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తూ, గ్లోబల్ బ్రాండ్స్ స్థాయి వరకు అమలుచేయాల్సిన ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలో ఈ ప్రణాళిక అమలులో డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ముఖ్య పాత్ర వహించనున్నట్లు వైస్ ఛాన్సలర్ డా. కె.ధనుంజయరావు తెలియజేశారు.

# సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## ఐఐటి ధన్ బాద్ సహాయ ఆచార్యులు చంద్రశేఖరరావు




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 02.** సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఐఐటి ధన్ బాద్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ.చంద్రశేఖరరావు సూచించారు. భారత ప్రభుత్వ ఆదేశాలమేరకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని వెబ్, నెట్ వర్క్, టెలీ సర్వీసెస్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ జాగరూక్త దివాస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన, అసోసియేట్ డీన్ డాక్టర్ పులి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి సహాయ ఆచార్యులు, డాక్టర్ చంద్రశేఖరరావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు సామాన్య వ్యక్తుల నుంచి వ్యాపారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకుల వరకు ఎవర్నీ వదలకుండా మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో సందేశాలు, లింకులు చరవాణిలకు పంపుతున్నారని, పొరపాటున వాటిపై క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్ములు, విలువైన డేటాను చోరీ చేస్తున్నారని చెప్పారు. మనకు తెలియని, అనవసర లింకులను క్లిక్ చేస్తే ఫోన్లు హ్యాక్ అవ్వటంతోపాటు డేటా చోరీకి గురవుతుందన్నారు. సైబర్ నేరగాళ్లు లేనిపోని ఆశలు చూపించి నేరాలకు పాల్పడుతున్నారని, ఆశపడితే లేనిపోని అనర్థాలకు గురవ్వాల్సి ఉంటుందని తెలిపారు. మోసాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా మనల్ని మనమే రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో సైబర్ నేరాల వల్ల 8 ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని 2023లో అంచనావేశారని, ఇది 2026 నాటికి 10.5 ట్రిలియన్
డాలర్లకు చేరుకోనుందని అంచనా అని వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా యువతకు దిశానిర్దేశం చేయాలని వివరించారు. అనంతరం నిట్ ఆచార్యులు చంద్రశేఖరరావును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ చేబ్రోలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్డీవోను కలసిన చేబ్రోలు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి బాధితులు

పెన్ పవర్, ఉంగుటూరు । ఏప్రిల్ 02
విజయవాడ--విశాఖ రైల్వే మార్గంలో ఉంగుటూరు మండలం చేబ్రోలు వద్ద రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి తమ భూములను మినహాయించాలని కోరుతూ బాధితులు గురువారం ఏలూరులో ఆర్డీవో దేవకీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు.
చేబ్రోలు, నారాయణపురం గ్రామాల్లో మొత్తం 57 మంది భూయజమానుల నుంచి భూసేకరణ చేపట్టేందుకు రైల్వే శాఖ గెజిటెడ్ నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో భూయజమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఇప్పటికే హైవే విస్తరణ కారణంగా తమ భూములు, ఆస్తులు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. ఇప్పుడు మళ్లీ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడితే తమ ఇళ్లు, వ్యాపారాలు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.
ప్రభుత్వం అందించే నష్టపరిహారం తమ జీవనాధారాలను నిలబెట్టుకునేందుకు సరిపోదని, కాబట్టి జనావాసాలు, జనసాంద్రత లేని
ప్రాంతంలో వంతెన నిర్మించేలా అలైన్మెంట్ మార్చాలని కోరుతూ అభ్యంతరాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నెక్కంటి దుర్గారావు, నెక్కలపూడి సత్యనారాయణ, బొమ్మిడి అనిల్ కుమార్ తదితర బాధితులు పాల్గొని ఆర్డీవోతో పాటు తహసిల్దార్‌ను కూడా కలిసి తమ సమస్యలను వివరించారు.





## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రఘురామ్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 02.** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజవర్గంలో పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు.

## డయాలసిస్ బాధితురాలికి ఎన్‌టీఆర్ భరోసా కింద రూ.10 వేల పెన్షన్ మంజూరు



**గంగవరం పెన్ పవర్, ఏప్రిల్ 2:** పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం పాత గంగవరం గ్రామంలో గురువారం ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా డయాలసిస్ బాధితురాలికి నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరైంది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మిరియాల సుభద్ర (భర్త: మిరియాల రాంబాబు)కు కొత్తగా డయాలసిస్ పెన్షన్ మంజూరై, నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, సర్పంచ్ కలుముల అక్కమ్మ, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, ఎక్స్ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, గ్రామ కమిటీ సభ్యుడు కొమ్మన్న చిన్నారావు, బూత్ కన్వీనర్ సారపు సత్యవేణి, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సుమారు 30 మంది ఏ ఎస్ ఐ లకు పారదర్శకంగా కౌన్సిలింగ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :**జిల్లాలో పోలీసుశాఖలో 30 మంది ఏ ఎస్ ఐ లకు గురువారం పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి డి ఓ ల ప్రక్రియను తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి డి. నరసింహ కిషోర్ పూర్తి చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లు గా పదోన్నతి పొందిన సుమారు 30 మంది కి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు .

## అమరావతినిరాజధానిగా నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానిదే బిజెపి స్వప్న కుమారి...



**అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్02:**ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతి నీక్యాపిటల్ గా గుర్తించలని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టడంపై బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు. స్వప్న కుమారి హర్షం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని హోదా చట్టపరంగా రావడానికి, ఎన్డీఏ కూటమి కారణమని స్వప్న కుమారిఅన్నారు. అమరావతి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ పార్లమెంటు ఉభయ సభల్లో రాష్ట్ర విభజన చట్టం 2014 సవరణ బిల్లును ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## వికలాంగుల కోటలో బ్యాటరీ వాహనాన్ని ఇప్పించాలని వికలాంగుని వినతి..



అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్ 02: అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామానికి చెందిన ఆకుల.రవి అనే వికలాంగుడు గత కొద్ది కాలం క్రితం తనకు తనకు డిజేబుల్ బ్యాటరీ వాహనం ప్రభుత్వం తనకు ఇప్పించాలని, మంగళగిరి లో విద్యాశాఖ మంత్రి నారా. లోకేష్ ని కలసి రెండు పర్యాయాలు వాహనం కొరకు వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆకుల. రవి తెలిపారు. అంతేకాకుండా రంపచోడవరం అధికారులకు రెండు పర్యాయాలు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని రవి తెలిపారు. బుధవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలసి తనకు బ్యాటరీ వాహనాన్ని ఇప్పించవలసిందిగా వినతి పత్రాన్ని అందజేశానని, ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించి త్వరలోనే వాహనాన్ని అందించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆకుల. రవి తెలిపారు.

# యు పి హెచ్ సి లో ఆటిజం అవగాహన శిబిరం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2**

ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం యూపీహెచ్‌సీ కంబాలపేటలో అవగాహన శిబిరం నిర్వహించారు.

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్స్ అనేది జీవితాంతం ఉండే నాడీ సంబంధిత అభివృద్ధి లోపమన్నారు. చిన్నతనం లోనే జన్యు, పర్యావరణ ప్రభావంతో సంభవిస్తుందని నిపుణులు తెలిపారు. ప్రస్తుతం ప్రతి 68 మంది పిల్లలలో ఒకరికి ఈ సమస్య కనిపిస్తోందన్నారు.పిల్లలలో సామాజిక సంభాషణలో ఇబ్బందులు, ఆలస్యంగా మాటలు రావడం, పునరావృత ప్రవర్తన వంటి లక్షణాలు కనిపిస్తాయి. 12–18 నెలల వయస్సు మధ్య ప్రారంభ సంకేతాలు కనిపించే అవకాశం ఉందని తెలిపారు. మాట్లాడకపోవడం, పిలిచినా స్పందించకపోవడం, ఇతర పిల్లలతో కలవని లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలన్నారు.

సంభాషణలు, భావోద్వేగాలు ఇబ్బంది, కాంతి, శబ్దం పట్ల అధిక సున్నితత్వం, పునరావృత కదలికలు, నిద్ర సమస్య లక్షణాలు కనిపించవచ్చన్నారు. పిల్లల ప్రవర్తన అంగీకరించాలని, మద్దతు ఇవ్వాలని, సమాజంలో చేర్చుకోవాలని సూచించారు. లక్షణాలు గమనించిన వెంటనే శిశువైద్యుడు , మానసిక వైద్యుడిని సంప్రదించాలన్నారు. ప్రస్తుతం నిర్దిష్ట నివారణ లేకపోయినా, ప్రవర్తనా చికిత్స, వృత్తిపరమైన చికిత్స, పునరావాసంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ సంవత్సరం ఇతివృత్తం “ఆటిజం మానవత్వం -- ప్రతి ప్రాణానికీ విలువ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ బృందం కంబాలపేట సిబ్బంది నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ అఖిలేంద్ర శ్రీనివాస్ (కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్), డాక్టర్ వై.బి.వి. చంద్రబోస్ (క్లినికల్ సైకాలజిస్ట్), ప్రియాంక (సైకియాట్రిక్ నర్స్), డాక్టర్ అనుహ్య (వైద్యాధికారి, కంబాలపేట) తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి మద్దతుగా దీపహారతి కార్యక్రమం



**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 2:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం గంగవరం గ్రామంలో గురువారం సాయంత్రం 7 గంటలకు అమరావతిని రాష్ట్ర రాజధానిగా మద్దతు తెలుపుతూ దీపహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించినట్లు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ తెలిపారు.అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించడాన్ని ఈ సందర్భంగా స్వాగతించారు. రాష్ట్ర ప్రజలు ఇంటి ముందు దీపాలు వెలిగించి “మన రాజధాని అమరావతి”కు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.అమరావతి నిర్మాణంతో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అలాగే మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ ని సత్కరించిన నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 2::**వేగేశ్వరపురం గ్రామ సచివాలయం-1 వద్ద గురువారం పంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ వార్డ్ మెంబెర్స్ ని సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు సత్కరించటం జరిగింది. అదేవిదంగా సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావుని నాయకులు సత్కరించారు. శీర్ల బ్రహ్మానందం, బత్తిని నాగు, కాళ్ళ రమణ, నున్న కృష్ణ, తైలం పోసియ్య, భగవాన్, అప్పాజీ, పరమేష్,

వార్డ్ మెంబెర్స్ తైలం జైయేసు, తైలం ప్రసాద్, శీర్ల నాగు, తైలం సత్యవతి, ముమ్మిడివరపు మదన్, ఎంపిటిసి లక్ష్మణరావు తదితరులు సర్పంచ్ ని సత్కరించిన వారిలో ఉన్నారు.

## మండలంలో డ్వాక్రా సంఘాల వేడుకలు




**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు బిల్లు ఆమోదించడంపై రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలంలోని డ్వాక్రా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాడు సీతానగరం స్త్రీ శక్తి కార్యాలయం వద్ద మహిళలు అమరావతికి దీప హారతులు ఇచ్చారు. ప్రజల కల నెర వేరేలా కూటమి ప్రభుత్వం కృషి కృషి చేసిందని మండల సమైక్య కందికట్ల అరుణకుమారి కొనియాడారు. రాజధానిపై నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విజేతలకు ఏపీఎం సూరమ్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కందికట్ల అరుణకుమారి ఏపిఎం సూరమ్మ గ్రామ సంఘం సహాయకులు సిసి వెంకటలక్ష్మి ధారా లక్ష్మి హరిబాబు పాల్గొన్నారు. మండల సమైక్య పరిధిలో ఉన్న 59 గ్రామ సంఘాలలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి రంగుల ముగ్గులు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పవనగిరిలో కోలాహలంగా గంగాలమ్మ జాతర



**గంగవరం పెన్ పవర్, ఏప్రిల్ 2:** అడ్డతీగల లోని పవనగిరి క్షేత్రంలో గంగాలమ్మ జాతర గురువారం భక్తిశ్రద్ధల నడుమ కోలాహలంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గంగాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.జాతర సందర్భంగా గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా ఘటాల పూజలు నిర్వహించారు. గిరిజన అర్చకులు అమ్మవారి ఘటాలను భక్తులకు పంపిణీ చేయగా, ఈ కార్యక్రమంలో పవనగిరి క్షేత్ర వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన గిరిజన అర్చకులు, భక్తులకు చీరలు, సారెలు, పూజా ద్రవ్యాలు పంపిణీ చేశారు.జాతర సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వాద్యాల నడుమ, గిరిజనుల ప్రత్యేక ఆచారాలతో జాతర వైభవంగా సాగింది. భక్తుల రద్దీతో పవనగిరి క్షేత్రం సందడిగా మారింది.

# అమరావతికి చట్టబద్ధతపై హర్షం - దీపహారతులతో ఆనందోత్సవం



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తమకంటూ రాజధాని ఏర్పడిన నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంటు ఉభయసభలలో ఏకగ్రీవ ఆమోదం లభించడంపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రంపచోడవరంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకుడు రతిరెడ్డి ఆధ్వర్యంలో తమ నివాసాల ముందు దీపాలు వెలిగించి దీపహారతులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి రాజధాని రూపుదిద్దుకోవడం ఆంధ్రుల ఆశయ సాఫల్యమని పేర్కొన్నారు. ఈ చారిత్రక నిర్ణయానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.అమరావతి అభివృద్ధి చెందుతూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షిస్తూ “జై అమరావతి, జై జై అమరావతి” నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965

# దళిత వర్గాల కార్మికుల జీవనోపాధిని కాపాడాలి

**- శ్రీ గంగా స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ వినతి**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఏప్రిల్ 2** కోటిలింగాలపేట ఇసుక ర్యాంపుల నుంచి ఇసుక సరఫరా చేసి జీవనోపాధి పొందుతున్న దళిత వర్గాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నయ్యాని శ్రీ గంగా ఆల్ క్యాస్ట్ స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను గురువారం కలిసి తమ జీవనోపాధికి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గంగా స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో ప్రయివేటు లిమిటెడ్ సభ్యులు కొల్లు చంద్ర కుమార్, మేకల సూర్యారావు మాట్లాడుతూ, తాము గత 10 సంవత్సరాలుగా మల్లయ్యపేట పెట్రోల్ బంక్ మార్గం లోనే కోటిలింగాలపేట ఇసుక ర్యాంపుల నుంచి ఇసుక లారీలు నడుపుతూ జీవనోపాధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కూడా ఇదే మార్గంలో ఇసుక లారీలు నడిచాయని గుర్తు చేశారు. దళిత వర్గాల కార్మికులు , డ్రైవర్లు, లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాము ప్రతి ఐదు రోజులకు ఒకసారి శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు.
ప్రత్యామ్నాయ మార్గం చూపించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో సుందరం, సుధాకర్, డివి రాజు, కె రాజు, సూర్యారావు, ఏ రాంబాబు, వెంకట్, నవీన్, శ్రీను, ప్రభ, ప్రసన్న, కృష్ణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## అమరావతికి చట్టబద్ధతపై హర్షం - - రాష్ట్రవ్యాప్తంగా దీపహారతులు




**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:**రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గురువారం సాయంత్రం 7 గంటలకు ప్రజలు తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించి "మన రాజధాని అమరావతి"కు దీపహారతులు ఇచ్చారు.పోలవరం జిల్లా గంగవరం మండలం మర్రిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సుంకపు నూకరెడ్డి, జనసేన పార్టీ యువ నాయకులు గణేష్ కృష్ణతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీపాలు వెలిగిస్తూ అమరావతికి మద్దతు తెలిపిన దేశ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరావతి నిర్మాణంతో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, పొరుగు రాష్ట్రాల రాజధానులకు ధీటుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అమరావతికి చట్టబద్ధత కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా మొల్లేరులో పిఎసిఎస్ అధ్యక్షుడు మాజీ మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున అమరావతికి చట్టబద్ధతపై హర్షం వ్యక్తం చేశారు.

## మన రాజధాని మన అమరావతి సంబరాలు నిర్వహించండి. ప్రభుత్వ ఆదేశాలు....




**అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్ 02:** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతికి రాష్ట్ర శాశ్వత రాజధానిగా చట్టబద్ధత గుర్తింపు లభించిన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఆదేశాలు అందాయని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఆదేశానుసారం అడ్డతీగల ఎంపీడీవో కార్యాలయం ఎదుట దీపాలంకరణతో సంబరాలు నిర్వహించామని ఎంపీడీవో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హృదయ ధ్వని అమరావతి అనే భావంతో స్వతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం తరహాలో అన్ని ప్రభుత్వ భవనాలకు దీపాలతో అలంకరించాలని, ప్రతి ఇంటి ముందు దీపాలంకరణ చేయాలని అలాగే సోషల్ మీడియా మరియు స్థానిక పత్రికల ద్వారా మన రాజధాని అమరావతి అని విస్తృత ప్రచారం చేయాలని ,అన్ని ప్రభుత్వ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రచారం చేయాలని సమన్వయంతో ఏకరీతిగా ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు అందినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు.

## గత 12 ఏళ్లు అమరావతిని రాజధాని గా చెప్పి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా విమర్శ**



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 2** గత 12 సంవత్సరాలుగా అమరావతి రాజధాని పేరుతో ఆంధ్రులను చంద్రబాబు నాయుడు మోసం చేశారని భావిస్తున్నామని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ అన్నారు.న్యాయస్థానాల్లో విచారణలో బాధిత తరుపు కేసులకు, అమరావతి రైతుల కేసులకు న్యాయ పరమైన సాంకేతిక కారణాలతో వీగి పోతే ఆ నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరయిం చాలని మేడా శ్రీనివాస్ అన్నారు.కొన్ని కార్పొరేట్ మీడియా వర్గాలు రాజధాని విజయోత్సవాలు అంటు పెద్దగా ప్రచారం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ కు రాజధాని వస్తుందని ఆంధ్రులు ఆనందించాలా లేక రాజధాని పేరుతో రైతులకు భవిష్యత్ లో న్యాయస్థానాల్లో నష్టం జరిగితే బాధ్యులు ఎవరని బాధపడాలా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని బిల్లుతో పాటు రైతుల కేసులకు చట్ట భద్రత అంశాన్ని ఆ బిల్లులో పొందు పరచాలన్నారు.

# పెద్దేవం గ్రామ పంచాయతీ పాలకవర్గం అభినందన సభ



**తాళ్లపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 2:**
ప్రజలిచ్చిన పదవులతో ఎంత మేరకు మంచి సేవ చేసామనేదే ముఖ్యమని, ఆ సేవే పది కాలాలపాటు ప్రజల్లో గుర్తింపునిస్తుందని వైఎస్సార్సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంపీ, జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామ పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా పాలకవర్గం గ్రామ ఆత్మీయ అభినందన సభ గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగింది. ఈ గ్రామ ఆత్మీయ అభినందన సత్కార సభకు ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాన్ని భరత్ రామ్, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరై పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. పెద్దేవం గ్రామం ఒక ఆదర్శవంతమైన అభివృద్ధిని సాధించింది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ సందర్భంగా మొత్తం పాలకవర్గాన్ని, సహకరించిన అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. జగనన్న సారధ్యంలో పార్టీ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా సర్పంచ్ వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, ఈ పాలకవర్గం కృషి చేసిందన్నారు. మీ అందరి అభినందనలు అందుకుంటున్న పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావుకి, ఉప సర్పంచ్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణకి, సభ్యులకు మరొక్కసారి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ డైనమిక్ గా ఉంటే ఎటువంటి అభివృద్ధి జరుగుతుందో అందుకు నిదర్శనం తాళ్లపూడి మండలంలో పెద్దేవం గ్రామం అని, చిన్న గ్రామమైన పెద్ద అభివృద్ధిగా దాదాపు రు.42.44 కోట్ల రూపాయల అభివృద్ధి అనేది రాష్ట్రంలోనే రికార్డు స్థాయి అభివృద్ధి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ రహితంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని సంతృప్తి తమకుందని అన్నారు. తమ పాలనా కాలంలో చేసిన అభివృద్ధి గణాంక వివరాలన్నీ ప్రజల ముందు ఆవిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం పెద్దేవం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని, తాళ్లపూడి ఎంపీపీ పోసిరాజును ఘనంగా సత్కరించారు.

# "మీ భూమి--మీ హక్కు"తో గిరిజన రైతులకు రాజముద్ర పట్టాల పంపిణీ

**జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** పోలవరం జిల్లాలో "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమం ద్వారా రీ సర్వే పూర్తి చేసిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.గురువారం రంపచోడవరం మండలం బూసిగూడెం పంచాయతీ పరిధిలోని కొత్త పాకలు గ్రామంలో గిరిజన రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే పూర్తయిన ప్రతి రైతుకు ప్రతినెల రాజముద్రతో పట్టాలు అందజేస్తామని తెలిపారు.కొత్త పాకలు గ్రామానికి చెందిన 23 మంది గిరిజన రైతులకు ఈ సందర్భంగా కొత్త పట్టాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇంకా రీ సర్వే పూర్తి కాని భూములను వేగవంతంగా సర్వే చేసి, అర్హులైన గిరిజన రైతులకు త్వరితగతిన పట్టాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రీ సర్వే చేసిన భూముల వివరాలను సమయానుకూలంగా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి, రైతులకు పారదర్శకంగా కొత్త పట్టాలు అందించే విధంగా ప్రభుత్వం
చర్యలు చేపడుతోందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. బాలాజీ, వీఆర్వో ఎస్. వెంకట్ రెడ్డి, సర్పంచ్ పల్లాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి సాధించాలి








**ఎంపీపీ కృష్ణారెడ్డి**

**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 2:**అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ కృష్ణారెడ్డి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో గల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు చేయుచున్న సంక్షేమ పథకాలు పనుల పురోగతి వివరాలను అధికారులు ప్రజాప్రతినిధులకు వివరించారు. రానున్న వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ గంగాదేవి డిప్యూటీ ఎంపీడీవోలు నర్సింగరావు, గోపన్న దొర, ఎంఈఓ మల్లేశ్వరరావు, సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి, ఏపీవో ప్రకాష్ కోఆప్షన్ సభ్యుడు ప్రభాకర్ రావు ,పలువురు ఎంపీటీసీలు ,సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ కార్యదక్షతకు నిదర్శనం అమరావతి : ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 02.** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ, పార్లమెంటులో బిల్లును ఆమోదించటం కూటమి ప్రభుత్వ కార్యదక్షతకు నిదర్శనమని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రాజధాని బిల్లును పార్లమెంటు ఆమోదించిన శుభ సందర్భంగా స్థానిక పోలీస్ ఐలాండ్ కూడలిలో కూటమి ఆధ్వర్యంలో గురువారం కృతజ్ఞత సభను నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా ప్రతి ఇంటిలోనూ దీపం వెలిగించాలని కోరారు. గత వైసిపి విధ్వంసకర పాలనలో భాగంగా అమరావతిని నిర్లక్ష్యం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా, అధోగతి పాలు చేశారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక మానసిక రోగిలా తయారయ్యారని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఏవేవో పిచ్చిపిచ్చి పేర్లు ప్రతిపాదిస్తూ జగన్ సైకోలా ప్రవర్తించారన్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లచిత్తశుద్ధితో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి, భవిష్యత్తులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం పొందే విధంగా ఒక పెద్ద ముందడుగు వేశారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కు అమరావతి అత్యంత ప్రధానమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి, జగన్ అరాచక పాలనకు తేడాను ప్రజలు గమనించాలన్నారు. ఇప్పటికీ జగన్ లో పరివర్తన రాకపోవడం విచారకరమని అన్నారు. రాజధాని బిల్లు పార్లమెంటు ఆమోదించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, కూటమి పాలనకు జేజేలు పలుకుతున్నారని అన్నారు. అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఆమోదం పొందడంతో యువతకు భరోసా వచ్చిందన్నారు. ఉద్యోగాల కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియని దుస్థితి నుంచి,భవిష్యత్తుపై యువతకు భరోసా కలిగిందన్నారు. ఏ రాష్ట్రానికయినా రాజధాని ఆధారంగానే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. అనంతరం స్థానిక పెద్ద శివాలయంలో ప్రజలందరితో కలిసి దీపాలను వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తాడేపల్లిగూడెం ఎంఆర్ఓ రాజరాజేశ్వరి,పెంటపాడు మండలం ఎమ్మార్వో సునీల్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జునరావు, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, చాపల రమేష్,దువ్వ శ్రీను, సబ్జా సుబ్బు, వాడపల్లి సుబ్బరాజు, మద్దాల మణికుమార్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పైబోయిన వెంకటరామయ్య, పసల కొండ, నరిసే సోమేశ్వరరావు, అడ్డగర్ల సురేష్,భోగి రెడ్డి ఆదిలక్ష్మి, గట్టం నాని, రామ్ లక్ష్మణ్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, మద్దిపాటి ధర్మేంద్ర, మలపాక చిట్టి,దాసరి కృష్ణవేణి సత్తి జగన్మోహన్, అడబాల మురళి, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, ఒట్టికూటి అబ్బు, బేటిన గిరిధర్, అధికారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెంలో జనసేనకు షాక్





**వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 02** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం టిడ్కో గృహ సముదాయాల వద్ద నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు జనసేన పార్టీ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పలు కారణాలతో కొంతకాలం క్రితం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలోకి వెళ్లారు. మళ్లీ ఈరోజు తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి సొంతగూటికి తిరిగి వచ్చారు. పార్టీలోకి వచ్చిన మహిళలకు వడ్డి రఘురామ్ నాయుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ అందరూ ఒక్కటిగా పార్టీ కోసం కృషి చేయాలని, క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. మహిళా సాధికారత, అభ్యున్నతికి కృషి చేసిన ఒకే ఒక్క పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎల్లప్పుడూ ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. మళ్ళీ తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టిడ్కో అపార్టుమెంట్లు వద్ద ఉన్న ప్రతీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ప్రతి కార్యకర్తకు అన్ని వేళల, అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మరలా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయలన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొర్రెల శ్రీనివాస్, కాకర్ల శ్రీనివాస్, దత్తి సాయి, మానుకొండ వెంకటేశ్వరరావు, తానేటి అజయ్, లంకా రాజశేఖర్, గోకా వెంకటేశ్వరావు, తాళ్ల ప్రసాద్, వట్టి బుజ్జి, యాండ్రపు వంశీ, యాండ్రపు దివ్య భారతి, కస్సే లక్ష్మన్, చంటి, అవినాష్, షేక్ జాన్, సాయి, కుమారి, లక్ష్మీ, మధు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా జయహో అమరావతి విజయోత్సవ ర్యాలీ






గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్ ,ఏప్రిల్ 2 : ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధత లభించిన సందర్భంగా గురువారం సాయంత్రం రాజవొమ్మంగి మండల కేంద్రంలో "జయహో అమరావతి" పేరుతో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రుల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ర్యాలీకి ముందు అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, వాసంశెట్టి గంగాధర్, ముప్పన కేశవ్, సర్పంచ్ గొల్లపూడి రమణి, గణజాల తాతారావు, బోదిరెడ్డి త్రిమూర్తులు, సావిత్రి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదేవరపేట గ్రామ పంచాయతీ పాలక వర్గానికి సత్కారం




**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 2::** అన్నదేవరపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణ దేవరాయలు అధ్వర్యంలో పార్టీలకి అతీతంగా పాలక వర్గానికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అన్నదేవరపేట గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించినందుకు, 5 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకునందుకు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నూతంగి సురేష్, వైఎస్ఆర్సిపి నాయకులు కుంచే వెంకన్న, లింగంపల్లి వీరబాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గొలుగులమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో పాల్గొన్న కంబాల

**జాతర ఉత్సవాలకు 50 వేలు రూపాయలు విరాళం**

**జాతరలో పని చేసిన కళాకారులు, టెక్నీషియన్లకు 50 వేలు రూపాయలు నగదు అందజేత**



కోరుకొండ, పెన్ పవర్,ఏప్రిల్ 02: కోరుకొండ మండలం బొల్లేదుపాలెం గ్రామంలోని శ్రీ గొలుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం రాత్రి పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు హారతులు పట్టి పూలమాలతో ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, పిలుపునిచ్చారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గల్లో విస్తృతంగా ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కోలాటం బృందంతో కలిసి కోలాటం ఆడారు. జాతర మహోత్సవాలకు 50 వేలు రూపాయలు విరాళం అందించారు. అలాగే జాతర ఉత్సవాల్లో పని చేసిన కోలాటం బృందం, బ్యాండ్ మేళం సభ్యులు, లైటింగ్, ఎలక్ట్రిషన్ పలు కళాకారులు అందరికి కలిపి 50 వేలు రూపాయలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు,కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల రాజధాని అమరావతి కూటమి నేతల సంబరాలు

**అమరావతి అజేయం చింతూరులో సంబరాలు**





**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 2:** రాష్ట్రానికి ఒకే రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా చింతూరు మండల కేంద్రంలో కూటమి నాయకులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని, ఇకపై అమరావతి అజేయంగా నిలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం నుంచి అంబేద్కర్, ఇందిరా, రాజీవ్ సెంటర్ల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ, కొవ్వొత్తులతో ప్రదర్శనలు చేపట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రుల రాజధాని అమరావతి అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమరావతి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి, హోంమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షుడు ఎండి జహంగీర్, ఇల్లా చిన్నారెడ్డి, ఓ రామారావు చౌదరి, మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాలమన్ రాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓ నరసింహారావు, జనసేన నాయకులు పేయ్యాల నాగేశ్వరరావు,జనసేన ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, మహిళా మండల అధ్యక్షురాలు మంగవేణి, ఎస్టి సెల్ అధ్యక్షుడు తుర్రం ముత్తయ్య, కట్ట శంకర్, ఎండి రియాజ్, జగదీష్, ఎస్.కే. జానీ, బిజెపి మండల అధ్యక్షుడు బట్ట లక్ష్మణరావు, చిట్టిబాబు తదితరులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965